430) లలిత

ప॥ దొంతివిషయములాల దొరలాల। చెంత మీదటిబుద్ధి చెప్పరో మాకు ॥

చ॥ దురితంబు లొకకొన్ని దుర్గుణము లొకకొన్ని। మరిగుటలు గొన్ని మర్మములు గొన్ని।
ధర నెరుక లొకకొన్ని తగ నెరగములు గొన్ని। యిరవు మనపంట లివి యెందు వోయుదమో ॥

చ॥ ఆవ లొకకొన్ని మిత్యాచారములు గొన్ని। వాసు లొకకొన్ని గర్వములు గొన్ని।
రేసు లొకకొన్ని మీరినరుచులు నొకకొన్ని। యీసున గడియించితిమి యిముడ జోటేదో ॥

చ॥ వైరాగ్యములు గొన్ని వరభక్తు లొకకొన్ని। నేరుపులు గొన్ని యిన్నియును గలిగి।
యీరీతి శ్రీవేంకటేశుగతి చేరితిమి। మేర మిము మీరితిమి మాకు గతియేదో ॥